## నేడు ఉగాది ఆస్థానం

### పరమపవిత్రంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



తిరుమల, మార్చి 21ప్రభాతవార్తప్రతినిధి: తెలుగునూతన సంవత్సరం "శోభకృత్" నామ ఉగాది పర్వ దినాన్ని బుధవారం ఉదయం 6గంటలకు వెంకన్న ఆలయంలో శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు ఉగాది ఆస్థానాన్ని బంగారు వాకిలివద్ద ఆగమ పండితులు, అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం తిరుమల ఆలయంలో కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం మహాయజ్ఞంలా చేపట్టారు. సుగంధద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళజలాన్ని ఆలయమంతటా ప్రోక్షణంచేశారు. ఆ తరువాత స్వామివారి మూల విరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి, ప్రత్యేక పూజ,నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి , బోర్డు సభ్యులు,ఆలయ అర్చకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# జగనన్న గోరుముద్దలో రాగిజావ

## ప్రభుత్వ బడుల్లో చదువుతున్నామని....గర్వంగా చెప్పుకునే రోజులివి - మంత్రి రోజా



విద్యార్థులకు రాగిజావ అందజేస్తున్న మంత్రి రోజా, కలెక్టర్ వెంకటరమణారెడ్డి

తిరుపతిరూరల్, మార్చి21 ప్రభాతవార్త: పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు ప్రభుత్వ బడుల్లో చదువుతున్నామని....గర్వంగా చెప్పుకునే రోజులివి అని రాష్ట్ర పర్యాటక సంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసులు, క్రీడాశాఖా మంత్రి ఆర్కే రోజా అన్నారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న గోరుముద్దలో అదనంగా రాగిజావను చేర్చి అదనపు పోషక ఆహారం అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి ప్రారంభించగా వర్చువల్ విధానంలో స్థానిక కలెక్టరేట్‌లో రాష్ట్ర మంత్రి ఆర్కే రోజా, కలెక్టర్ వెంకట రమణారెడ్డి, విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఆర్కే రోజా మాట్లాడుతూ పేద, మధ్యతరగతి పిల్లలు చక్కగా చదువుకోవాలని, ఆరోగ్యకరంగా ఉండాలని, ఆర్థికంగా ఎదగాలని, సమాజంలో గౌరవంగా బ్రతకాలని ముఖ్యమంత్రిగా సంతకం చేసిన మొదటి రోజు నుండి ఆలోచిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం రూ.450కోట్లతో మధ్యాహ్న భోజనం అమలు చేస్తే మెనూలో మార్పు చేస్తూ రూ.1824 కోట్ల రుపాయాలు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు అలసిపోకుండా బాగా చదవాలని, విద్యార్థులు అలసిపోరాదని, తల్లి స్థానంలో ఆలోచించిన ముఖ్యమంత్రి బెల్లం కలిపిన రాగి జావను వారంలో మూడురోజులు అదనంగా అందించటానికి మరో రూ.86కోట్ల రుపాయాలను ఖర్చు చేస్తూ రూ.1910 కోట్ల వ్యయంతో 44.392 ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లోని 37,63,698 మందికి అందించేలా నేడు ప్రారంభించారని తెలిపారు. పాఠశాలలో నాడు - నేడుతో వసతుల మెరుగు, విద్యాకానుక, అమ్మఒడి, బైజూస్ కంటెంట్ ట్యాబ్‌లు, గోరుముద్ద వంటి పథకాలతో నేడు పిల్లలు గౌరవంగా ప్రభుత్వ బడుల్లో చదువుకుంటున్నామని గర్వంగా చెబుతున్నారన్నారు. కలెక్టర్ వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ పౌష్టిక ఆహార లోప పిల్లలకు ఇది ఎంతగానో ఉపయోగడి, ఉత్సాహంతో చదువులోను, క్రీడల్లోనూ రాణిస్తారన్నారు. తిరుపతి జిల్లాకు సంబంధించి 2299 పాఠశాలల్లో 1,55,577 మంది పిల్లలకు నేటి నుండి వారంలో మూడురోజులు మంగళ, గురు, శనివారాలలో రాగి జావ అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇఒ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పోటీ పడేలా ప్రభుత్వం అడుగులు

చిత్తూరు, మార్చి 21 ప్రభాతవార్త: బాహ్య ప్రపంచంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పోటీ పడి విజయం సాధించేలా తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా మంగళవారం ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు రాగి జావ పంపిణీ చేసే కార్యక్రమంను సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంకు చిత్తూరు కలెక్టరేట్ నుండి కలెక్టర్ హరినారాయణన్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ అముద తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, పోషక విలువలతో కూడిన మెనును అమలు చేస్తూ జగనన్న గోరుముద్దను విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. వారంలో మూడు రోజులు అంటే మంగళ, గురు, శనివారాల్లో రాగిజావను విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ జిల్లాలో 2,457 పాఠశాలల్లో 1,64,05 మంది విద్యార్థులకు రాగిజావను సరఫరా చేయడం జరుగుతుందన్నారు. పాఠశాలల మధ్యాహ్న భోజనంలో ఇప్పటికే సమూల మార్పులు తీసుకువచ్చి జగనన్న గోరుముద్ద ద్వారా ప్రతి రోజు మెనూ మార్చి బలవర్థకమైన, నాణ్యమైన, రుచికరమౌన పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యారంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. మేయర్ అముద మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో ఇప్పటికే వారంకు 15 వెరైటీలు, వారంలో ఐదు రోజుల పాటు పాలు, గ్రుడ్లు, 3 రోజుల పాటు చిక్కీ అందిస్తున్నామని, ప్రస్తుతం వారంలో 3 రోజులు విద్యార్థులకు రాగిజావను సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్నారన్నారు. కలెక్టర్ హరినారాయణన్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ అముదలు విద్యార్థులకు రాగిజావను అందజేశారు. డివైఇఒ చంద్రశేఖర్, ప్లానింగ్ కో-ఆర్డినేటర్ గుణశేఖర్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు రాగిజావను అందిస్తున్న కలెక్టర్ హరినారాయణన్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

### శివయ్య సన్నిధిలో

## ఉగాది సంబరాలకు సర్వం సిద్ధం




శ్రీకాళహస్తీశ్వరాలయంలో బంగారు ధ్వజస్తంభానికి పూలశోభ, (ఇన్‌సెట్‌లో) దక్షిణామూర్తి అలంకరణ



అమావాస్య సందర్భంగా పురవీధుల్లో స్వామిఅమ్మవార్ల దర్శనం

శ్రీకాళహస్తి, మార్చి 21 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయంలో తెలుగుసంవత్సరాది ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. పూల సొబగులు, విద్యుత్ దీపాలంకరణలతో ఆలయం దేదీప్యమానంగా మారింది. గత మూడేళ్ళుగా దేవాదాయశాఖ ఆంగ్ల సంవత్సరాదికి స్వస్తి చెప్పారు. ఆలయాల్లో తెలుగుసంవత్సరాదిని ఘనంగా నిర్వహించాలని సంప్రదాయ కళలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఇఒ వికె.సాగర్‌బాబు, ఆలయ ఛైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఆలయంలోని బిక్షాల గాలిగోపురం, శివయ్యగోపురం,స్థుపద మండపం, దక్షిణ గోపురం, కంచు గడప వద్ద ప్రత్యేక ఏర్పాట్లు ముస్తాబులు చేపట్టారు.ఊరంతా మామిడితోరణాలు, అరటి చెట్లతో ముస్తాబు చేసి తెలుగుసంవత్సరాది సంబరాలకు సంబంధించి చాటి చెప్పారు. ఇక గోపురాలపై విద్యుత్ దీపాలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఇక ఆలయంలోని స్వామివారి బంగారు ధ్వజస్తంభం, స్తుపథమండపం, బిక్షాలగోపురం, దక్షిణామూర్తిల వద్ద విద్యుత్‌శోభతో పాటు పూల అలంకరణ ఇట్టే ఆకట్టుకుంటోంది. అనంతరం అమావాస్య కావడంతో స్వామిఅమ్మవార్లను ఆలయంలోని అలంకారమండపంలో అలంకరించి గ్రామోత్సవాన్ని నిర్వహించారు.

### నింగికి గురిపెట్టిన

## భారత బాహుబలి రాకెట్

### - షార్ సెకండ్ లాంచ్‌ప్యాడ్‌పై ప్రయోగానికి సిద్ధం



శ్రీహరికోట (తడ), మార్చి 21 ప్రభాతవార్త
భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ రూ.వెయ్యి కోట్ల వాణిజ్య ఆదాయం లక్ష్యంగా రెండవ వన్‌వెబ్ ఉపగ్రహాల శ్రేణి ప్రయోగానికి సిద్ధమైంది. గత ఏడాది అక్టోబర్ 23న శ్రీహరికోట నుంచి యూకెకి చెందిన ప్రైవేటు సంస్థ వన్‌వెబ్‌కు చెందిన 36 ఉపగ్రహాలను అంతరిక్షంలో క్షేమంగా చేర్చారు. శ్రీహరికోట నుంచి బాహుబలి రాకెట్‌గా పేరుపొందిన జిఎస్ఎల్‌వి మార్క్3 అనబడే ఎల్‌విఎం3 రాకెట్ ఈ గగన విజయానికి కారణమైంది. ఇదే తరహా రాకెట్ మళ్లీ ఇస్రో రూపొందించి అదే వన్‌వెబ్ సంస్థకు చెందిన మరో 36 ఉపగ్రహాలను ఈ నెల 26న శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్‌ప్యాడ్ నుంచి ప్రయోగిస్తున్నారు. ఈ రెండు ప్రయోగాల అనంతరం ఇస్రోకు వన్‌వెబ్ ద్వారా రూ.వెయ్యి కోట్ల వాణిజ్య ఆదాయం సమకూరనుంది. భవిష్యత్‌లో మన భారీ రాకెట్లు మరిన్ని విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించ డానికి, తద్వారా విదేశీ మారకద్రవ్యం ఆర్జించడానికి ఈ ప్రయోగ విజయం ఉపయోగపడనుంది. ఇప్పటికే షార్‌లో విదేశీ ఉపగ్రహాల శ్రేణిని మన రాకెట్‌లో అనుసంధానం చేశారు. ఎల్‌విఎం3 లోని మూడు దశలను విజయవంతంగా అనుసంధానం చేసి ప్రయోగ వేదికకు తరలించారు. ఇందులో మొదటి దశ రెండు అతిపెద్ద స్ట్రాపాన్ బూస్టర్లు కాగా, రెండవ దశలో ద్రవ ఇంధనం నింపుతారు. మూడవ దశ అతిశీతల ఇంధనంతో కూడిన క్రయోజనిక్ దశను ఏర్పాటు చేశారు. పైభాగంలో అతిపెద్ద హీట్‌షీల్డ్ మధ్య 36 ఉపగ్రహాలను భద్రంగా అమర్చారు. ప్రస్తుతం రాకెట్‌కు సంబంధించి తుది పరీక్షలను జరుపుతున్నారు. బుధవారం మరిన్ని తనిఖీల అనంతరం ఈ నెల 23న లాంచ్ రిహార్సల్స్ జరుపుతారు. 24న లాంచ్ ఆథరైజేషన్ బోర్డ్, మిషన్ రెడీనెస్ రివ్యూ సమావేశాలు పూర్తి చేస్తారు. 25న ఉదయం 9 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభిస్తారు. 24 గంటల కౌంట్‌డౌన్‌లో ముఖ్యంగా రెండో దశ ద్రవ ఇందనాన్ని నింపి అన్ని వ్యవస్థలను సరిచూసుకుంటారు. 26న ఉదయం 9 గంటలకు ఈ రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రయోగిస్తారు. ఇస్రో శాస్త్రవేత్తలు, వన్‌వెబ్ సంస్థ ఉన్నతస్థాయి ప్రతినిధులు ఇప్పటికే షార్‌ను చేరుకొని రాకెట్ ప్రయోగ సన్నాహాల్లో నిమగ్నమయ్యారు.

### రూ.కోటి విలువైన

## ఎర్రచందనం, వాహనం స్వాధీనం

### న స్మగ్లర్ అరెస్టు : ఎస్పీ పరమేశ్వరరెడ్డి



రేణిగుంట, మార్చి 21 ప్రభాతవార్త: ప్రజాసంపద ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తే చర్యలు కఠినంగా ఉంటాయని తిరుపతి ఎస్పీ పరమేశ్వరరెడ్డి అన్నారు. నారాయణవనం పోలీసులు చాకచక్యంగా వలపన్ని కోటి మూడు లక్షల రూపాయల విలువైన ఎర్రచందనం దుంగలను వాహనంతో సహా స్వాధీనం చేసుకుని ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. విమానాశ్రయ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ తిరుపతి జిల్లా పుత్తూరు సబ్ డివిజన్ పరిధిలో నారాయణవనం ఎస్ఐ పరమేష్ నాయక్ తమ సిబ్బందితో నారాయణవనం వైఎస్ఆర్ సర్కిల్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్నారు. పుత్తూరు వైపు నుంచి నారాయణవనం వైపు ఓ బలోర వాహనం వేగంగా దూసుకొస్తుంది. పోలీసులు దానిని ఆపే ప్రయత్నం చేయగా వేగంగా ముందుకు దూసుకుపోయింది. వెంటనే పోలీసులు అప్రమత్తమై దూసుకుపోతున్న వాహనాన్ని చేజ్ చేసి ఆపేశారు. వాహనం నుంచి ఒకరు పారిపోగా, మరో వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. వాహనంలో దాదాపు కోటి రూపాయల విలువైన 25 ఎర్రచందనం దుంగలను వాహనంతోసహా స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వ్యక్తి తమిళనాడు రాష్ట్రం తిరువళ్లూరు జిల్లా శోలవరం తాలూకా బాల గణేష్ నగర్‌కు చెందిన మరుదఢ పాండి వేల్ల స్వామి(44)గా గుర్తించారు. తాను డ్రైవర్ అని పారిపోయిన వ్యక్తి అసలు ముద్దాయిగా తెలిపాడు. అతన్ని త్వరలో పట్టుకుంటామన్నారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన పుత్తూరు డీఎస్పీ రామరాజు, పుత్తూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేష్‌కుమార్, నారాయణవనం ఎస్ఐ పరమేష్ నాయక్, వడమాలపేట ఎస్ఐ రామాంజనేయులు, ఏఎస్ఐ రాజు, నారాయణవనం ఏఎస్ఐ జయరాంనాయక్, కేవీబీ పురం కానిస్టేబుల్ నరేష్, పిచ్చాటూరు కానిస్టేబుల్ ఉదయ్, నారాయణవనం కానిస్టేబుళ్లు దామోదరం, ఏకాంబరం, వినోద్, శివకుమార్, భాస్కర్‌లను అభినందిస్తూ వీరికి రివార్డులు అందజేశారు.

## హంసవాహనంపై శ్రీరామచంద్రమూర్తి

### ఉదయం చిన్నశేషవాహనంపై కోదండరాముడు



రాత్రి హంస వాహనం, ఉదయం చిన్నశేషవాహనంపై విహరిస్తున్న స్వామివారు

తిరుపతి,మార్చి 21 ప్రభాతవార్త: తిరుపతిలోని కోదండరామాలయంలో మొదలైన వార్షిక బ్రహ్మోత్సవాలలో మంగళవారం రాత్రి శ్రీరామచంద్రమూర్తి అలంకారంలో హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, విజిఒ మనోహర్, కంకణభట్టార్ ఆనందకుమార్ దీక్షితులు, ఆలయ ఇన్‌స్పెక్టర్లు, చలపతి, సురేష్, ఎఇఒ మోహన్ ,ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

**-ఉదయం చిన్నశేషవాహనం:**

కోదండరాముని బ్రహ్మోత్సవాల్లో మంగళవారం ఉదయం స్వామివారు చిన్నశేషవాహనంపై ఊరేగారు. విశేషాలంకారభూషితుడైన స్వామి వారు ఆలయ మాఢవీధుల్లో ఊరేగుతూ కర్పూర హారతులందుకున్నారు.

### భక్తిప్రపత్తులతో రాముల వారి

## కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



చంద్రగిరి, మార్చి 21 ప్రభాతవార్త: శ్రీకోదండరామాలయంలో మంగళవారం ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది భక్తిప్రపత్తులతో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ ఏ.పార్థసారధి మాట్లాడుతూ చంద్రగిరిలోని టిటిడి అనుబంధ శ్రీకోదండరామస్వామి వారి ఆలయంలో ఈ నెల 29న రాత్రి 7.30 గంటలకు అంకురార్పణతో రాములవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. రాముల వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయ శుద్ధి గావించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆలయంలోని స్వామివారి గర్భాలయం, సన్నిది వాకిలి, ఆలయం లోపలి గోడలు, ఆలయ ప్రాంగణం, పూజా సామగ్రి శుద్ధి జలాలతో శుభ్రం చేసినట్లు తెలిపారు. ఆలయ శుద్ధి చేసే సమయంలో స్వామివారి మూలమూర్తులు వస్త్రంతో పూర్తిగా కప్పబడుతున్నట్లు తెలిపారు. శుద్ధి క్రియలో నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ, సుగంథ ద్రవ్యాలు కలిపిన పరిమళ జలాన్ని ప్రోక్షణం గావించినట్లు తెలిపారు. అనంతరం స్వామి వారి వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించడం జరుగుతుందన్నారు.

స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మార్చి 29న అంకుర్పాణ, 30న ఉదయం 8.15 గంటలకు మేష లగ్నంలో ధ్వజారోహణం, ఏప్రిల్ 4న హనుమంత వాహనం, 5న కళ్యాణోత్సవం, గరుడ వాహన సేవ, 7న మహాపూర్ణాహుతి, చక్రస్నానం, ధ్వజావరోహణం, 8న శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ కె.శ్రీనివాసులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కె.గోపాలకృష్ణయ్య, అర్చకులు శ్రీనివాస భట్టార్, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలను ఆదుకునేది వైకాపానే: మంత్రి పెద్దిరెడ్డి



సదుం, మార్చి21 ప్రభాతవార్త
రాష్ట్రంలో నిజంగా పేదలను ఆదుకునేది వైకాపా ప్రభుత్వం మాత్రమేనని రాష్ట్ర విద్యుత్ పర్యావరణ అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం యర్రాతివారిపల్లెలో ఆయన ఒక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో గెలుపు కోసం ఇప్పటి నుంచి కృషి చేస్తున్నామన్నారు.ఈసందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు ఆయనకు పలు సమస్యలపై అర్జీలు ఇచ్చారు.కొన్నింటికి అప్పటికప్పుడే అధికారులతో ఫోనులో మాట్లాడి పరిష్కరించారు.ఈసందర్భంగా మంత్రి, రాజంపేట ఎంపీ మిధున్‌రెడ్డిలు రాష్ట్ర, నియోజక, మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. తంబళ్లపల్లె శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాదరెడ్డి,జడ్పీ ఛైర్మెన్ శ్రీనివాసులు, జడ్పీమాజీ ఉపాధ్యక్షుడుపెద్దిరెడ్డి,తితిదే బోర్డు సభ్యులు పోకల అశోక్‌కుమార్, జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యుడు పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి,ఎంపీపీ ఎల్లప్ప, జడ్పీటీసీ సభ్యుడు సోమశేఖరరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్,మండల ఉపాధ్యక్షులు అమరావతి పుత్రరాజు,ధనంజయరెడ్డి, పెద్దిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఓజిలిలో ఘనంగా డౌన్ సిండ్రోమ్ దినోత్సవం

ఓజిలి, మార్చి 21 ప్రభాతవార్త




ఓజిలి భవిత కేంద్రంలో ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి శైలజ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డౌన్ సిండ్రోమ్ అనేది భౌతిక, మేధో అభివృద్ధిలో జాప్యం కలిగించే జన్యుపరమైన పరిస్థితి అని, ఈ వ్యాధిగ్రస్తులలో 21వ క్రోమోజోములో రెండు ఉండాల్సిన పోగులు మూడు ఉంటాయని, అందువలన దీన్ని ట్రై సోమీ 21 అని కూడా పిలుస్తారని తెలియజేశారు. దీనివల్ల పిల్లల్లో భౌతికమౌన పెరుగుదల మందగిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి, భవిత కేంద్రం సహిత విద్య ఉపాధ్యాయురాలు కనిష్క, సిజెవి మేరీ, ఫిజియోథెరపిస్ట్ ప్రశాంతి రూప, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నాయుడుపేటకు చేరుకున్న పదోతరగతి ప్రశ్నాపత్రాలు

నాయుడుపేట, మార్చి 21 ప్రభాతవార్త



నాయుడుపేట పట్టణంలో 10వ తరగతి పరీక్షలకు సంబంధించి ఐదు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కస్టోడియన్ రవి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 3వ తేదీ నుంచి 15వ తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఈ పరీక్షలకు సంబంధించిన సెట్‌వన్ ప్రశ్నాపత్రాలు నాయుడుపేట పోలీసుస్టేషన్‌లో భద్రపరిచినట్లు తెలిపారు. పట్టణంలో ఐదు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 1370 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. వీరి వెంట రూట్ ఆఫీసర్లు సునీల్‌కుమార్, దేవరాజులరెడ్డి, చీఫ్ సూపరింటెండెంట్ దొరస్వామి ఉన్నారు.

## కుప్పం తహశీల్దార్‌గా పార్వతి నియామకం

కుప్పం, మార్చి 21 ప్రభాతవార్త

కుప్పం మండల తహశీల్దార్‌గా బి.పార్వతిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ఈమె ప్రస్తుతం చిత్తూరు తహశీల్దార్‌గా పనిచేస్తున్నారు. చిత్తూరు డిటిగా పనిచేస్తున్న కిరణ్‌కు బాధ్యతలు అప్పగించాలని ఆదేశించారు. ఇటీవలే తహశీల్దార్ సురేష్‌బాబు కుప్పం నుంచి బదిలీ కాగా డిటి దేవరాజు ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం తహశీల్దార్‌గా పార్వతి బాధ్యతలు చేపట్టనున్నారు. ఈమె గతంలో శాంతిపురం తహశీల్దార్‌గా సైతం విధులు చేపట్టారు.

## నారాదేవాంశ్ జన్మదినం సందర్భంగా భారీ ఎత్తున అన్నదానం

కుప్పంరూరల్, మార్చి 21 ప్రభాతవార్త



తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు మనవడు, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తనయుడు నారా దేవాంశ్ జన్మదినం సందర్భంగా కుప్పంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు. చంద్రబాబు కార్యదర్శి మనోహర్ అన్నదాన కార్యక్రమంను ప్రారంభించారు. స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్న మొబైల్ క్యాంటీన్ ద్వారా సుమారు ఐదువందలమందికి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర నేత వైద్యం శాంతారాం, కౌన్సిలర్లు సోమశేఖర్, సురేష్, శాంతిపురం మణి, జెకె సంతోష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ పౌష్టికాహారంతోనే ఆరోగ్యం సాధ్యం

కుప్పంరూరల్, మార్చి 21 ప్రభాతవార్త



సంపూర్ణ పౌష్టికాహారంతోనే ఆరోగ్యం సాధ్యమని వైస్ ఎంపిపి షౌకత్ అలీ పేర్కొన్నారు. మంగళవారం వేపూరు యుపి స్కూల్‌లో విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమంను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగనన్న ప్రభుత్వ విద్యార్థులు పలు వసతులు కల్పిస్తోందన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్ద కోడెప్ప, హెచ్‌ఎం వెంకటేశయ్య, ఉపాధ్యాయులు గోకులకృష్ణ, సురేష్, జగదీష్, లూధియా, విద్యార్థులు పాల్గొన్నారు.

## నగర పాలక పాఠశాలల్లో రాగి జావ మేయర్ డాక్టర్ శిరీష పంపిణీ

తిరుపతి కార్పొరేషన్, మార్చి 21, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న గోరుముద్దలో బడి పిల్లలకి అందరికీ రాగి జావ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అందులో భాగంగా తిరుపతి నగర పాలక సంస్థ పరిధిలోని పండిత్ జనహర్లాల్ నెహ్రూ నగర పాలక ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్దులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం నగర మేయర్ డాక్టర్ శిరీష ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బడికి వెళ్తున్న పిల్లలకు కనీసం పౌష్టికారం అందించాలని, ఎదిగే చిన్నారులకు అది ఎంత అవసరమో ఆలోచించి జగనన్న గోరు ముద్ద పేరుతో రుచికరంగా రోజుకు మెనూ తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రాజు ప్రధానోపాధ్యాయులు మునిశేఖర్, పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలు, కార్పొరేటర్ బసవ గీత, వైసిపి నాయకులు బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో గోరుముద్ద పథకాన్ని ప్రారంభించిన ఎంఎల్ఏ

ప్రభుత్వ పథకాల్లో సేవా సంస్థల భాగస్వామ్యం

శ్రీకాళహస్తి, మార్చి 21 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆలోచనలతో రూపొందిస్తున్న విద్యార్థులకు విద్యా పథకాలకు స్వచ్ఛంద సేవా సంస్థల సహకారం లభించటం అభినందనీయం అని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. ఇక్కడి జిల్లా పరిషత్‌బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం ప్రభుత్వం రూపొందించిన గోరుముద్దలో రాగిజావ పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఆయనతో పాటు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పగడాల రాజు, సిరాజ్‌బాషా, గుమ్మడి బాలకృష్ణయ్య, వడ్లతాంగళ్ బాలాజి ప్రసాద్‌రెడ్డి, నాని, పాండు, మధురెడ్డి, శంకర్, రవి, భరత్‌రెడ్డి, మునిరెడ్డి, జయగోపాల్, నందా సురేష్, లీలా, హరినాయుడు, శేఖర్‌జగదీశ్వరయ్య, పెరుమాళ్, హేమంత, సాగిరా, కార్తీక్, ధనలక్ష్మీ పాల్గొన్నారు

## అంగన్‌వాడిని పరిశీలించిన ఆర్‌డిఓ

శ్రీకాళహస్తి రూరల్, మార్చి 21 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలంలోని గుంటకిందపల్లిలో నిర్వహిస్తున్న అంగన్‌వాడి బడిని శ్రీకాళహస్తి అర్‌డిఓ రామారావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అక్కడ పని చేస్తున్న అంగన్ వాడి టీచర్‌ను విద్యార్థులకు అందిస్తున్న ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే వారికి చదువు చెబుతున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న మంచి పథకాలను, పౌష్టికాహారాన్ని అందించే విషయంలో అంగన్‌వాడిలు చొరవ చూపాలని పిలుపు నిచ్చారు.

## పాపానాయుడు పేటలో రాగిజావ పంపిణి

శ్రీకాళహస్తి రూరల్, మార్చి 21 ప్రభాతవార్త



ఏర్పేడు మండలం పాపానాయుడుపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మండల స్థాయి గోరుముద్ద పథకంలో భాగంగా 'రాగి జావ' పంపిణీని మండల పరిషత్ విద్యాశాఖాధికారి ప్రేమలత మంగళవారం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా మండల ఇన్‌చార్జి గున్నేరి కిషోర్‌రెడ్డి హాజరయ్యారు. మండల పరిషత్ నాయకురాలు గీత, పాపానాయు డుపేట సర్పంచ్ లలితా కరుణాకర్, ఎంపిటిసి మునిరాజా, పేట సర్పంచ్ తంబా సుబ్రమణ్యం, మర్రిమంద సర్పంచ్ సుధీర్‌కుమార్, పాతవీరాపురం సర్పంచ్ గురువారెడ్డి, వైసిపి నాయకులు అర్జున్‌బాబు, సిఆర్‌పిలు మురళీ, గురుప్రసాద్, పాఠశాల కమిటి చైర్మెన్, సభ్యులు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం..ఎంఎల్ఏ

తొట్టంబేడు, మార్చి 21 ప్రభాతవార్త



విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తొట్టంబేడు మండలం ఎంపిపి ఉన్నంనిర్మలవాసుదేవనాయుడు, విద్యాశాఖాధికారిణి సిహెచ్‌ఎం.భారతీ తెలిపారు. మంగళవారం జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా మండలంలోని పెద్దకన్నలి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపిపి ఉన్నం నిర్మల మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రతిరోజు పౌష్టికాహారాన్ని అందిస్తోందని ఇందులో భాగంగానే మంగళవారం రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వివరించారు. అనంతరం మండలంలోని పెద్దకన్నలి ప్రాథమిక పాఠశాల, సాంబయ్యపాళెం ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావను అందించారు. సాంబయ్యపాళెంలో సర్పంచ్ సుజాతమ్మ, వైకాపా నాయకులు జగదీశ్వర్‌రెడ్డిలు సుమారు 170మంది విద్యార్థులు గ్లాసులను అందిస్తామని తెలిపారు. కార్యక్రమాల్లో వైస్ ఎంపిపిలు కన్నలిమల్లికమ్మ, గరటారెడ్డి, పెద్దకన్నలి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, సాంబయ్యపాళెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్టిన్‌బెంజిమన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగీలాల్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆధార్‌సేవలను సద్వినియోగం చేసుకోండి

తొట్టంబేడు, మార్చి 21 ప్రభాతవార్త



మండలంలోని ప్రజలు ఆధార్‌సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ తరుణాక్షరెడ్డి తెలిపారు. గ్రామాల్లో ప్రజలు తమ ఆధార్‌సేవలను సద్వినియోగం చేసుకునేందుకు ఇప్పటికే తొట్టంబేడు, చియ్యవరం గ్రామాల్లో ఆధార్‌కేంద్రాలను ఏర్పాటు చేయగా, సోమవారం చిట్టత్తూరు గ్రామంలోని సచివాలయంలో ప్రత్యేక ఆధార్‌క్యాంపును ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రజలు తమ ఆధార్‌కార్డుల్లో ఏవైనా తప్పులు ఉన్నా, లేక తమ చిరునామా మార్చుకోవాలన్నా సచివాలయాల్లో ఇలాంటి క్యాంపులు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఆధార్‌కార్డు, ఓటరుకార్డు, బ్యాంకు పాసుపుస్తకంలో చిరునామాల్లో ఒకేలా ఉండాలని అప్పుడే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయన్నారు. అంతేకాకుండా ఆధార్‌కార్డుకు ప్రతి ఒక్కరు తమ ఫోన్‌నంబర్‌ను అనుసంధానం చేసుకోవాలని కోరారు.

## కుమారస్వామి తిప్పలో కంటి వెలుగు వైద్యపరీక్షలు

శ్రీకాళహస్తి, మార్చి 21 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి పురఃపాలక సంఘ పరిధిలోని 16వ వార్డులో మంగళవారం 'కంటివెలుగు వైద్యపరీక్షలను' నిర్వహించారు. కార్యక్రమాలను జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మెన్ షేక్ సిరాజ్, ఫజలుల సారధ్యంలో మున్సిపల్ పాఠశాల వద్ద ఏర్పాటుచేసారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి విచ్చేసారు. డాక్టర్ వైయస్ ఆర్ కంటి వెలుగు ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వృద్దులకు ఉచిత నేత్ర పరీక్షలు, మందులు, కళ్ళద్దాలు ఇవ్వటానికి నిర్ణయించారు. ఈ పథకంలో నిరుపేదలకు సహాయం అందించుటకు రూపకల్పన చేసారన్నారు. ఇక్కడ కంటి వైద్యశిబిరాన్ని ప్రారంభించిన శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ వైయస్‌ఆర్ పార్టీ మహోన్నత, ప్రజాప్రయోజన పథకాలను, అలాగే నిరుపేదలకు కంటి చూపు కల్పించుటకు రూపొందించి అమలు చేసారన్నారు. పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటిఅద్దాలను అందించారు. ఈ కార్యక్రమాల్ని జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మెన్ సిరాజ్‌బాషా, గోరా, ఫజల్, షాకీర్, సమీర్, మీమ్ అన్వర్, జులేషా, బాబూలాల్ అన్వర్, అమీన్, ఇబ్బు, ఛోటా తదితరులు పాల్గొన్నారు.

## ఏర్పేడుపోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్‌పి

శ్రీకాళహస్తి రూరల్, మార్చి 21 ప్రభాతవార్త



ఏర్పేడు మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌ను మంగళవారం తిరుపతిజిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసారు. అయితే ఇది వార్షిక సమీక్ష అని వివరించారు. ఎస్‌హెచ్‌ఓ పోలీసుల పని తీరును పరిశీలించారు. జనరల్ డైరీ, కేసు డైరీ, కోర్టు క్యాలండర్‌రికార్డులను పరిశీలించారు. పోలీసు స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులను సకాలంలో దర్యాప్తు చేసిబాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. సైబర్ నేరాల పట్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి త్వరిత గతిన పరిష్కరించాలన్నారు. పరిశీలనల్లో రేణిగుంట డివైయస్‌పి రామచంద్ర, సిఐ చంద్రశేఖర్‌పిళ్ళై, శ్రీహరి, ఏర్పేడు ఎస్‌ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉమ్మడి వనరుల రక్షణకుపై ఎన్‌జీవోలతో సమావేశం

తిరుపతి, మార్చి 21 ప్రభాతవార్త:

ఉమ్మడి వనరుల పరిరక్షణకై చిత్తూరు ఉమ్మడి జిల్లాలోపని చేస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థలతో ఫౌండేషన్ ఫర్ ఎకలాజికల్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో ప్రకృతి కార్యశాల సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ రాణిరెడ్డి ఒక్క రోజు సమావేశం నిర్వహించారు. ఫౌండేషన్ ఫర్ ఎకలాజికల్ సెక్యూరిటీ(ఎఫ్‌ఈఎస్) సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి వనరుల సంరక్షణ, అభివృద్ధిపై తిరుపతి జిల్లాలోని స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులతో ఒక్క రోజు సమావేశం నిర్వహించి పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా తిరుపతి పట్టణంలో యూత్ హాస్టల్‌లో తిరుపతి జిల్లా పరిధిలోని స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు. రాణిరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వనరుల పరిరక్షణ లక్ష్యంగా ఫౌండేషన్ ఫర్ ఎకలాజికల్ సెక్యూరిటీ సంస్థ దశాబ్దాల తరబడిపని చేస్తున్నదని తెలిపారు. జిల్లాలో 1800 ఉమ్మడి వనరుల అభివృద్ధి సమితులు ఏర్పాటు చేయడం జరిగిందని, 67 వేల ఎకరాల ఉమ్మడి భూమిని మ్యాపింగ్ చేసి అభివృద్ధిపనులు గుర్తించి పీవోపీలో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా అన్ని మండలాల్లో ఉమ్మడి వండర్లా అభివృద్ధిపై గ్రామ సర్పంచ్‌లకు ఉపాధిహామీ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు వారు తెలిపారు.

## హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో సరుకులు పంపిణీ

శ్రీకాళహసి, మార్చి 21 ప్రభాతవార్త

విమలాదేవిజైన్ ప్రథమవర్ధంతి సందర్భంగా పట్టణంలోని నగరివీధిలో ఉన్న హెల్పింగ్‌హ్యాండ్స్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీచేశారు. సంస్థ పక్కనే ఉన్న ప్రముఖ కుదువ వ్యాపార యజమాని విమలాదేవిజైన్ ప్రథమవర్ధంతి సందర్భంగా నిరుపేదలకు నిత్యావసర సరుకులు, పండ్లు పంపిణీచేశారు. ఈసందర్భంగా సంస్థ అధ్యక్షుడు మునీర్‌బాషా మాట్లాడుతూ దివంగత విమలాజైన్ వర్ధంతి సందర్భంగా ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం ఎంతో సంతోషం అన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు కంటా ఉదయ్‌కుమార్, కోళ్ళూరుహరనాథ్‌నాయుడు, బాబాఫరీద్, కుదువ వ్యాపారస్తులు బదల్చంద్, రేఖ్‌రాజ్, సురేష్, నవరతన్, హస్ము తదితరులు పాల్గొన్నారు.

## శివయ్యయ సన్నిధిలో ఎన్‌సిఆర్‌సి జాతీయ అధికార ప్రతినిధి

శ్రీకాళహస్తి, మార్చి 21 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఎన్‌సిఆర్‌సి జాతీయ అధికార ప్రతినిధి గుండుసుదర్శన్ కుటుంబ సభ్యులతోమంగళవారంశ్రీకాళహస్తీశ్వరా లయానికి విచ్చేశారు. ఆయనకు జాతీయ వినియో గదారుల హక్కుల కమిషన్ ఏపి డిప్యుటీ చైర్మన్ యల్లంపాటి కోటేశ్వరబాబు ఆధ్వర్యంలో ఘనస్వాగతంపలికారు. అనంతరం స్వామి అమ్మవార్లను ప్రత్యే కంగాదర్శించుకుని పూజలు నిర్వహించు కున్నారు. అనంతరం ఆయనకు ఆలయంలోని మృత్యుంజయ స్వామిసన్నిధివద్ద స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలను అందించి వేదపండితుల ఆశీర్వచనాలను అందించారు. దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించిన వారిలో డాక్టర్ కెసి. కుసుమకుమారి, బండారు సుచరిత, పిఆర్‌వో వేణుగోపాల్‌రెడ్డి, వెంకటేష్, హరీష్‌రెడ్డి, సురేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు భరత్ తదితరులు పాల్గొన్నారు.

## డిపాజిట్ సొమ్మును బకాయిల్లో జమ చేస్తారా..మాకు న్యాయం చేయండి !!

కుప్పంరూరల్, మార్చి 21 ప్రభాతవార్త

కుప్పం మున్సిపాలిటీకి సంబంధించి నిర్వహించే వివిధ గుత్తేల వేలానికి సంబంధించి డిపాజిట్ రూపంలో చెల్లించిన సొమ్మును బకాయిల కింద జమచేయడం తగదని గుత్తేదారుడు ఆవేదన వ్యక్తం చేశాడు. గతంలోనే పాత బకాయిల చెల్లింపుకు గృహ పత్రం సైతం పూచీకత్తుగా అందించి ఉన్నామని అయితే కమీషనర్ ఇటీవల కట్టిన డిపాజిట్ నగదులో బకాయిలను జమచేస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించాడు. కుప్పం కొత్తపేటకు చెందిన నాగరాజు, అనిల్‌కుమార్‌లు గతేడాది కూరగాయల మార్కెట్, వారపు సంత, మాంసం దుకాణాలు, మున్సిపల్ బస్టాండులను 98లక్షలకు పాడుకున్నారు. అయితే ఇంతవరకు 84లక్షలు మాత్రమే చెల్లించారని మిగతా 14లక్షలు చెల్లించాలని కమీషనర్ నోటీసులను మంగళవారం అందించారన్నారు. ఇటీవలే గుత్తేల వేలంకు నోటీసులు ఇవ్వగా తాము కొత్తగా వేలంలో పాల్గొనేందుకు డిపాజిట్ చేశామని అయితే వేలం పాటలు రద్దయ్యాయన్నారు. అయితే తమ నగదు వెనక్కు ఇవ్వక పాత బకాయిల కింద జమ చేస్తామని పేర్కొనడం తగదని వాపోయారు. పాత బకాయిలకు సంబంధించి ఇప్పటికే స్థిరాస్తి పత్రాలు సైతం అందించి ఉన్నామన్నారు. వేలం పాటల గెజిట్ కాపీలో తీర్మానం నెంబరు సైతంలేదన్నారు. తమకుతగున్యాయం చేయాలని వారు కమీషనర్‌కు వినతిపత్రం అందించారు.

## గోరు ముద్దలో రాగిజావ

మధ్యాహ్న భోజన పథకంలో రాగిజావా పంపిణీ ప్రారంభం విద్యార్థులకు మరింత పోషకాలు

నగరి, మార్చి 21 ప్రభాతవార్త: ప్రతి విద్యార్థికి సంపూర్ణ పోషణ అందించాలన్న దృక్పథంతో జగనన్న గోరుముద్ద పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మధ్యాహ్నం అందిస్తున్న భోజనంలో మరింతగా పోషకాలు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. స్థానిక పీసీఎన్ ఉన్నత పాఠశాలలో మున్సిపల్ చైర్మన్ పి.జి.నీలమేఘం రాగిజావపంపిణీని ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కన్నియప్ప, కౌన్సిలర్ రమేష్‌రెడ్డి, నాయకులు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

### అరగొండ గ్రామపంచాయతీ కార్యాలయము, అరగొండ. తవణంపల్లె మండలం, చిత్తూరు జిల్లా,

రె.క.నెం.22/2023. **బహిరంగ వేలము ప్రకటన** తేది: 20-03-2023.

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా అరగొండ గ్రామపంచాయతీకి చెందిన వారపు సంత మరియు దినసరి సంత యందు రుసుములను వసూలు చేసుకొను గుత్త హక్కులను, మరియు గ్రామ పంచాయతీకి చెందిన వాణిజ్య సముదాయముల రూము నెం: 01,02,03,04,05,06 మరియు ఆరు నెంబర్లు (ఆరు గదులు మాత్రమే) 2023-2024 ఆర్థిక సంవత్సరమునకు లీజు ఇచ్చుట కొరకు తేది: 27-03-2023 సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు అరగొండ గ్రామపంచాయతీ కార్యాలయం నందు సదరు గ్రామపంచాయతీ కార్యదర్శి గారిచే బహిరంగ వేలము వేయబడును. వేలములో పాల్గొను వారు ఈ క్రింది కనిన మేరకు డిపాజిట్లను పంచాయతీ కార్యదర్శి వారి వద్ద చెల్లించ వలయును.

| వ.నెం | వివరములు | డిపాజిట్ మొత్తం | సాల్వెన్సీ మొత్తం | సాల్వెన్సీ లేనిచో డిపాజిట్టు మొత్తం |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 01. | వారపు సంత | 1,00,000 | 1,00,000 | 2,00,000 |
| 02. | దినసరి సంత | 1,25,000 | 1,25,000 | 2,50,000 |
| 03. | షాపింగ్ కాంప్లెక్స్ (1వ గది) | 25,000 | 25,000 | 50,000 |
| 04. | షాపింగ్ కాంప్లెక్స్ (2వ గది) | 25,000 | 25,000 | 50,000 |
| 05. | షాపింగ్ కాంప్లెక్స్ (3వ గది) | 25,000 | 25,000 | 50,000 |
| 06. | షాపింగ్ కాంప్లెక్స్ (4వ గది) | 25,000 | 25,000 | 50,000 |
| 07. | షాపింగ్ కాంప్లెక్స్ (5వ గది) | 25,000 | 25,000 | 50,000 |
| 08. | షాపింగ్ కాంప్లెక్స్ (6వ గది) | 25,000 | 25,000 | 50,000 |

షరతులు:- (1) జిల్లా పంచాయతీ అధికారి చిత్తూరు వారి ఉత్తర్వు రె.క.నెం: 117/2023/ఎ3, 118/2023/ఎ3 తేది 15-03-2023 మరియు 16-03-2023 మేరకు హెచ్చు పాటదారులు వేలము ఖాయపరచిన తేదీ నుండి (7) రోజుల లోపు వారిచే పాడబడిన హెచ్చు పాట మొత్తమును ఏక మొత్తములో (సింగిల్ పేమెంట్) చెల్లించి మరియు నూటికి రూ.3/- వంతున స్టాంపు డ్యూటీతో రిజిష్టర్ అగ్రిమెంట్ చేసుకొనవలయును మరియు టి.డీ.ఎస్, జి.ఎస్.టీలు చెల్లించి తగు రశీదులు పొందవలయును. అట్లు తప్పిన ఎడల హెచ్చు పాటదారుని ధరావత్తును గ్రామ పంచాయతీ నిధికి దండుగ క్రింద జమ చేసి రెండవ పాటదారునికి ఖాయపరచబడును. (2) వేలములో పాల్గొను వారి తరపున ఆథరైజేషన్ వ్యక్తులను అనుమతించబడదు. (3)వేలములో పాల్గొనదలచిన వారు గ్రామపంచాయతీకి ఏలాంటి బాకీ వుండరాదు. (4) వేలమును ఏలాంటి కారణము చూపకనే నిలుపుదల చేయుటకు, గాని వాయిదా వేయుటకు, మరియు రద్దు చేయుటకు పంచాయతీ కార్యదర్శి వారికి పూర్తి అధికారములు కలిగియున్నారు. (5) ఇతర వివరములకు గ్రామ పంచాయతీ కార్యాలయము పనివేళలలో తెలుసుకొనవచ్చును.

శ్రీ టి.మల్లుదొర్రై, సర్పంచ్, అరగొండ గ్రామ పంచాయతీ తవణంపల్లె మండలం.

శ్రీ పి.చైతన్యకుమార్, పంచాయతీ కార్యదర్శి అరగొండ గ్రామపంచాయతీ, తవణంపల్లె మండలం.













# అమాయకులను నిర్బంధించవద్దు : ఎస్పీ



రేణిగుంట, మార్చి 21 ప్రభాతవార్త: అమాయకులను ఇబ్బంది పెట్టినా నిర్భందించినా ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించనని తిరుపతి ఎస్పీ పరమేశ్వరరెడ్డి అన్నారు. రేణిగుంట విమానాశ్రయం పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం రేణిగుంట శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం జరిగింది. సమావేశంలోఎస్పీ పలు కీలక విషయాలు చర్చించారు. ఉద్యోగుల విధి నిర్వహణపై పలు సూచనలు చేశారు. పోలీసులు ప్రజా రక్షకులుగా ప్రజాసేవ చేయాలన్నారు. అమాయకులపై అనవసరంగా ఆధారాలు లేకుండా ఇబ్బంది పెట్టడం కేసు నమోదు చేయకూడదన్నారు. నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. ఫిర్యాదు దారులను అవమానించకూడదన్నారు. మహిళలు, చిన్న పిల్లలకు సంబంధించిన ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పాత నేరస్తులపై ప్రత్యేక దృష్టి సారించి వారి కదలికలను అనుక్షణం గమనించాలన్నారు. నిందితులపై కీలక ఆధారాలను సేకరించి కేసులను మోదు చేయాలన్నారు. ముఖ్యంగా డీఎస్పీలు, సీఐలు, స్టేషన్ ఆఫీసర్లు బాధ్యత యుతంగా పని చేయాలన్నారు. నిషేధత పొగాకు ఉత్పత్తులు, అక్రమ మద్యం, గంజాయి తదితర యువత జీవితాలను నాశనం చేసే అమ్మకాలు రవాణా చేస్తున్న వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు, జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. ఎలాంటి ఒత్తిళ్ళకు లొంగకుండా విధి నిర్వహణ బాధ్యతగా నిర్వహించాలని దిగువ స్థాయి ఉద్యోగులకు పిలుపునిచ్చారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ వెంకట్రావు, క్రైమ్ అడిషనల్ ఎస్పీ విమల కుమారి, లా అండ్ ఆర్డర్ అడిషనల్ ఎస్పీ కులశేఖర్, ఎస్‌బీ డీఎస్పీ సురేందర్‌రెడ్డి, రేణిగుంట డీఎస్పీ రామచంద్ర, శ్రీకాళహస్తి డీఎస్పీ విశ్వనాథ్, సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు. అనంతరం ఎస్పీ రేణిగుంట సబ్ డివిజన్ కార్యాలయాన్ని సందర్శించి అనేక కేసుల పురోగతిని పరిశీలించి దిగువస్థాయి అధికారులకు తగు సూచనలు చేశారు.

# ప్రజారోగ్యమే లక్ష్యంగా గోరుముద్ద పథకం : ఆర్‌డిఓ

శ్రీకాళహస్తిరూరల్, మార్చి 21 ప్రభాతవార్త : ప్రజారోగ్యం,విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే మహోన్నత లక్ష్యంతో ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విన్నూత్న పథకాన్ని రూపొందించి అమలు చేస్తున్నారని దీనిని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేయాలని శ్రీకాళహస్తి ఆర్‌డిఓ కెయస్ రామారావు అన్నారు.మంగళవారం ఆయన మండలంలోని పలు పాఠశాలల్లో ఈ పథకాన్ని ప్రారంభించారు. మండలంలోని గుంటకింద పల్లి పాఠశాలలో పథకాన్ని ఆర్‌డిఓ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిపనిని అందరం ఆహ్వానించాలన్నారు. గోరుముద్ద పథకంలో 'రాగిజావ' ను అందించుటకు ముఖ్యమంత్రి ఆలోచన మహోన్నతమైనదన్నారు. ఎంతో వ్యయ ప్రయాసలతో కూడుకున్న పథకం అయినా అమలుకు ముఖ్యమంత్రి చొరవ చూపటం అభినందనీయం అన్నారు.రాగి పిల్లల్లో శక్తితో ఆలోచనా శక్తిని కూడా పెంచుతుందన్నారు. పూర్వ కాలంలో మనం రాగి సంగటిని తినేవారం, అంబలి అనే పదార్థాన్ని తయారు చేసుకుని తినేవారం.అయితే నేటి పిల్లలకు ఇవి తెలుసా? అని ప్రశ్నించారు. అయితే ఇది విద్యార్థుల్లో పౌష్టికాహార లోపాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి పుట్టపర్తి సత్యసాయి ట్రస్టు సహాయంతో అమలు చేయటం అభినందనీయం అన్నారు. ఈ పథకాన్ని పిల్లలకు చక్కగా సద్వినియోగం చేయటంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకరించాలని ఆర్‌డిఓ రామారావు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమాల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉగాది శుభాకాంక్షలు
వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్పొరేట్ స్కూళ్ళకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను నాడు-నేడు పథకంలో రూపురేఖలు మార్చిన ఘనత ఒక్క వైఎస్ఆర్ ప్రభుత్వానిదే. తొలివిడత నాడు నేడు పనులు పూర్తయి రెండో విడత నాడునేడు పనులను దిగ్విజయంగా పూర్తిచేసిన ఘనత ఒక్క శాసనసభ్యునిదే.
ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో వార్తల రూపంలో వెలుగులోకి తెస్తున్న 'వార్త' తెలుగు జాతీయ దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు. పాత్రికేయులకు అభినందనలు.
శ్రీ బియ్యపు మధుసూధనరెడ్డి శాసనసభ్యులు, శ్రీకాళహస్తి నియోజకవర్గం
మీ..
సిహెచ్.ఎం.భారతి
మండల విద్యాశాఖాధికారి,
తొట్టంబేడు.

ఉగాది శుభాకాంక్షలు
వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
తొట్టంబేడు మండలాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న శాసనసభ్యులు శ్రీ బియ్యపు మధుసూధన్‌రెడ్డి గారికి 'శ్రీ శోభకృత్ నామ ఉగాది పండుగ శుభాకాంక్షలు' తొట్టంబేడు మండల ఎంపిపి, జడ్పిటిసి, సర్పంచ్, ఎంపిటిసిలకు, అన్నిశాఖల అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు.
వార్త తెలుగుజాతీయ దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.
శ్రీ బియ్యపు మధుసూధనరెడ్డి శాసనసభ్యులు, శ్రీకాళహస్తి నియోజకవర్గం
మీ..
వి.తరుణాక్షిరెడ్డి
ఎంపిడిఓ(ఎఫ్ఎసి),
తొట్టంబేడు మండలం.

# సప్తగిరి కాలనీలో ఉరవకాలువకు శాశ్వత పరిష్కారం



తిరుపతిరూరల్, మార్చి21 ప్రభాతవార్త: సప్తగిరి కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా ఆవిష్కృతమై వున్న ఉరవ కాలువ సమస్యను రూ.1.72కోట్ల రుపాయాలతో ఎంపిపి చెవిరెడ్డి మెహిత్‌రెడ్డి శాశ్విత పరిష్కారం చూపారు. తిరుమల కొండల నుంచి జాలువారే వరదనీరు ఉరవ కాలువ గుండా ప్రవహించి, సమీప కాలనీలను వర్షం కురిసినప్పుడల్లా ముంచుతూ కాలనీ వాసులను భయభ్రాంతులకు గురి చేసేది. ఈ కాలువకు మురుగునీరు తోడై నిత్యం దుర్గంధం వెదజల్లుతూ దోమలకు ఆవాసాలు మారింది. 32 సంవత్సరాలుగా ఆవిష్కృతమై వున్న సమస్యను ఎందరో ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్ళిన ఫలితం మాత్రం లేదని స్థానికులు వాపోయ్యేవారు. ఇటీవల తిరుపతిరూరల్ మండలాధ్యక్షుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గడప గడపకు పాదయాత్రలో స్థానికులు విన్నవించగా, ఉరవ కాలువ వల్ల స్థానికులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఎంపిపి, తన తండ్రి ఎమ్మెల్యే చెవిరెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. ఎలాగైన ఆ సమస్యకు దారి చూపాలని దృడ సంకల్పంతో ఎమ్మెల్యే చెవిరెడ్డి తుడా నిధుల నుండి రూ.1.37కోట్ల రుపాయాలను మంజూరు చేయగా మండల పరిషత్ నుండి రూ.35లక్షల రుపాయాలు మంజూరు చేసారు. సప్తగిరి కాలనీ ఉప సర్పంచ్ వసంత అశోక్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఉగాది శుభాకాంక్షలు
శ్రీఎన్టీ రామారావు శ్రీ ఎన్.చంద్రబాబు శ్రీ నారా లోకేష్ శ్రీ అచ్చెన్నాయుడు స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి
తెలుగుదేశంపార్టీని విజయపథంలో నడుపుతూ ద్వితీయ శ్రేణినాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటున్న కుటుంబ పెద్దలకు ' శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు'.
మరియు 'వార్త' తెలుగు జాతీయ దినపత్రికకు, యాజమాన్యానికి, పాత్రికేయులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.
శ్రీ బొజ్జల బృందమ్మ
బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, తెలుగుదేశంపార్టీ, శ్రీకాళహస్తి.
జి.విజయ కుమార్
పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు, శ్రీకాళహస్తి.

ఉగాది శుభాకాంక్షలు
వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడుపుతూ నిరుపేదల సొంత ఇంటికలను నెరవేర్చిన ఎంఎల్ఏ గారికి, మండల రెవెన్యూ అధికారులకు, సిబ్బందికి, అన్నదాతలకు ' శ్రీ శోభకృత్ నామసంవత్సర ఉగాది' శుభాకాంక్షలు తెలుపుతూ.. వార్త తెలుగుజాతీయ దినపత్రిక యాజమాన్యానికి, పాత్రికేయులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు..
శ్రీ బియ్యపు మధుసూధనరెడ్డి శాసనసభ్యులు, శ్రీకాళహస్తి నియోజకవర్గం
మీ..
యర్రంరెడ్డి సుధీర్‌రెడ్డి
తహశీల్దార్,
తొట్టంబేడు మండలం

# శాసన సభలో దళిత ఎంఎల్‌ఏపై దాడి అమానుషం

**టిడిపి దళిత నాయకుడు చెరుకూరి రవి**

రామచంద్రాపురం, మార్చి 21 ప్రభాతవార్త: దేవాలయం లాంటి శాసన సభలో టిడిపి ఎంఎల్‌ఏ డోలా వీరాజనేయ స్వామిపై వైసిపి ఎంఎల్‌ఏ సుధాకర్ బాబు దాడికి పాల్పడటం అమానుషమని టిడిపి సీనియర్ దళిత నాయకుడు చెరుకూరి రవి అన్నారు. మంగళవారం ఆర్‌సి పురం మీడియా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దళితుల ఓట్లతో ముఖ్యమంత్రిగా గద్దెనెక్కి దళితులపై దాడి చేయించడమేంటని నిలదీశారు. ముఖ్యమంత్రి, స్పీకర్ సమక్షంలో భౌతిక దాడులు చేసిన ఎంఎల్‌ఏపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2024 ఎన్నికలలో వైసిపికి తగిన బుద్ధి చెప్పడానికి దళితులు సిద్దంగా వున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి ఎస్సీ నాయకులు చిరంజీవి, బాపనపట్టు శేషాద్రి, చెరుకూరి హరిప్రసాద్, భత్, చందూ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు అన్నదానం



శ్రీకాళహస్తి, మార్చి 21 ప్రభాతవార్త : పివి రోడ్డు నందు వెలసి ఉన్న అంకాళ మ్మ ఆలయంలో గత ఏడాది నుంచి ప్రతినెల మరాఠీపాళెం వాస్తవ్యులు అయిన గోవర్ధన్‌రావు, యశ్వంత్‌రావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈనెల సహాయ సహకారాలు అందించిన క్రాంతికుమార్, డాక్టర్ కృపానిధి, ఉపేందర్‌రెడ్డి, రాఘవేంద్ర, సావిత్రిబాయి, రాజశేఖర్‌రావు, ప్రభాకర్ రావు, సుశీలసాయి, బాలాజీరావు, గణేష్‌బాబు, వినీత్‌రెడ్డి, నాగేష్, బాబ్జీరావు, అనూష, షర్మిళ, శ్రీరాం, అరుణ్, శివకుమార్‌రెడ్డి, దిలీప్, మయూర్ ప్రసన్న వెంకటాచలం, కార్తికేయన్, చేతలిశర్మ, జయంత్, ఆనంద, లీలామో హన్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఆలయంలో వెలసిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# జగన్మోహన్‌రెడ్డి సేవలు అనిర్వచనీయం : లక్ష్మీపతిరెడ్డి

రేణిగుంట, మార్చి 21 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యార్థులకు జగనన్న గోరు ముద్దలో భాగంగా రాగిమాల్ట్ అందించాలని తీసుకున్న నిర్ణయం అనిర్వచనీయమని విప్పమానుపట్టేడ సర్పంచ్ లక్ష్మీపతిరెడ్డి అన్నారు. రేణిగుంట మండలం విప్పమానుపట్టేడ ప్రాథమిక పాఠశాలలో జగనన్న గోరు ముద్దలో భాగంగా మంగళవారం విద్యార్థులకు రాగిజావ పంపిణీని సర్పంచ్ లాంఛనంగా ప్రారంభించారు.

# ఉద్యోగుల సంక్షేమానికి తనవంతు కృషి

**-కల్యాణకట్టనాయీబ్రాహ్మణ శాశ్వత ఉద్యోగులతో చీర్లకిరణ్**

తిరుమల,మార్చి21ప్రభాతవార్తప్రతినిధి: టిటిడిలో వివిధ విభాగాలలో వివిధ హోదాలలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని, రానున్న రోజుల్లో ఉద్యోగుల అవసరాలకు తాను ప్రత్యేక దృష్టిసారిస్తానని టిటిడి ఉద్యోగుల బ్యాంకు అధ్యక్షుడు, టిటిడి ఉద్యోగుల సంక్షేమ విభాగం అధ్యక్షుడు చీర్లకిరణ్ తెలిపారు. టిటిడి కల్యాణకట్ట నాయీబ్రాహ్మణ శాశ్వత ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కె.వెంకటసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి వంకీపురం పవన్, పెరుమాళ్, బంగారుపాళ్యం నాగరాజు, మురుగన్, వెంకటేశ్, ప్రభాకర్, ఎస్ఎన్ శ్రీనివాస్ కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిశారు. చీర్లకిరణ్ నాయీబ్రాహ్మణ ఉద్యగుల సంఘం లెటర్‌ప్యాడ్‌ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు.

వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఉగాది శుభాకాంక్షలు
మా అభ్యున్నతికి సహకరిస్తూ కలంకారి కళను ప్రోత్సహిస్తూ వ్యాపారాభివృద్ధికి అండగా నిలుస్తున్న మా డైనమిక్ ఎంఎల్ఏ శ్రీ బియ్యపు మధుసూధన్‌రెడ్డి గారికి ' శ్రీ శోభకృత్ ఉగాది నామ సంవత్సర' శుభాకాంక్షలు.
నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న ఎంఎల్ఏ గారికి అభినందనలు.
వార్త తెలుగుజాతీయ దినపత్రికకు, పాత్రికేయులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.
పాలూరి పద్మావతి
భానోదయ కలంకారి సంస్థ,
శ్రీకాళహస్తి,

వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
జిల్లాలోని ఉన్నతాధికారులకు, జిల్లా ప్రజాప్రతినిధులకు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, కుటుంబసభ్యులకు ' శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు' ఈఏడాది అన్నదాతలు, ప్రజలు, మిత్రులు, అందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ..
వార్త తెలుగుజాతీయ దినపత్రిక యాజమాన్యానికి, పాత్రికేయులకు అభినందనలు.
సి.చెంచురత్నం యాదవ్
ఏపి పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి,
మరియు ఏపి ఎన్జీవో తాలూకా యూనిట్ అధ్యక్షులు, శ్రీకాళహస్తి.

వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడుపుతూ శ్రీకాళహస్తీశ్వరాలయ అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగిస్తున్న యువనాయకుడు శాసనసభ్యులు శ్రీ బియ్యపు మధుసూధన్‌రెడ్డి గారికి ' శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు'
మరియు వార్త తెలుగుజాతీయ దినపత్రిక యాజమాన్యానికి, పాత్రికేయులకు శుభాకాంక్షలు.
మప్పేటి సుబ్రమణ్యంరెడ్డి
బిసి నాయకులు, శ్రీకాళహస్తి.

# ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ అధ్యక్షుడుగా ముని

శ్రీకాళహస్తి, మార్చి 21 ప్రభాతవార్త ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడుగా పట్టణంలోని విఎం పల్లికి చెందిన పిల్లి మునెయ్యను నియమిస్తూ తిరుపతి జిల్లా అధ్యక్షులు గంధం చంద్ర నియామక పత్రం అందించారు. ఈసందర్భంగా మునెయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న బడుగుబలహీన వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కృషిచేస్తానని అదేవిధంగా తన పదవికి న్యాయం చేస్తానన్నారు.

ఉగాది శుభాకాంక్షలు
వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి పథంలో నడుపుతూ అందరికీ అందుబాటులో ఉంటున్న శ్రీకాళహస్తి శాసనసభ్యులు గౌ॥బియ్యపు మధుసూధర్‌రెడ్డి గారికి ' శ్రీ శోభకృత్ నామసంవత్సర ఉగాది శుభాకాంక్షలు'. ఈఏడాది అన్నదాతలు, మండల అధికారులకు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, అన్నిశాఖల అధికారులు సంతోషంగా ఉండాలని కోరుకుంటూ..
వార్త తెలుగుజాతీయ దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.
శ్రీ బియ్యపు మధుసూధనరెడ్డి శాసనసభ్యులు, శ్రీకాళహస్తి నియోజకవర్గం
ఉన్నం నిర్మల వాసుదేవనాయుడు
మండలాధ్యక్షురాలు,
తొట్టంబేడు మండలం,
శ్రీకాళహస్తి నియోజకవర్గం.